# నూర్జహాన్

## 1

నూర్జహాన్ మొదటిపేరు మిహిరున్నీసా సలీమ్‌అక్బర్ తరవాత జహంగీర్ అనే పేరుతో గద్దెెక్కి, మిహిరున్నీసాను పెళ్ళాడి తెచ్చి నూర్‌జహాన్ అనేపేరు పెట్టాడు. ఆమె ముఖచిత్రమున్న బంగారు నాణేలని మొహర్ అంటే, చిల్లరకోసం యిస్తే ఐదువందల వెండినాణేలిస్తారు. జహాంగీర్ బొమ్మవున్న బంగారునాణేనికివంద వెండినాణేలిస్తారు ఆమెనాపిధంగా గౌరవించాడు. జహంగీర్. అప్పటివరకూవున్న పరదాపద్ధతి తీసేసి, నూర్జహాన్ బేగంని తనపక్కన సింహాసనం మీద కూచోబెట్టుకున్నాడు. జహంగీర్ తండ్రి అక్బరుయే స్త్రీకీ అటువంటి హోదా యివ్వలేదు, పట్టమహిషి జోధ్‌బాయికూడా యివ్వలేదు. జోధ్‌బాయి రాజపుత్రస్త్రీ తల్లివేషనించి జహంగీర్‌కి హిందూరక్తం వచ్చింది. దాన్నిబట్టి హిందువులు తమస్త్రీలని తమతో సమానంగా చూసేవారని తెలుస్తుంది. నూర్జహాన్ అపూర్వ సౌందర్యవతి అనీ, గులాదీఅత్తరు చేసేదనీ, ఆరోజు అత్తరు పేరు నూర్జహాన్ అని పెట్టారనీ, ఆమె పార్శీ బాషలో కవిత్వం అల్లేదనీ గాధలున్నాయి,

మనకు బ్రిటిష్‌పాలనవున్నప్పుడు విక్టోరియా మహారాణీ బొమ్మవున్న బంగారునాణేలుండెవి. దానిపేరు గౌరీ, సవర్, సావరిన్, తులాలుగాదులెక్క సవర్లే,

రాచకార్యాలు నూర్జహర్‌కి వదిలేసి, జహంగీర్, విలాసపురుషుడై, శరాబ్‌మత్తులో వుండేవాడని చెప్పుకునేవారు. కాని రహస్యంగా తిరుగుతూ, జాగరూకుడయే వుండేవాడుట నూర్జ

హాన్ని మందలించే వాడుట పెద్దవాడై నాడు, నూర్జహాన్‌కి రాజ్య పాలనా అధికారం యిష్టం అందుకని జహంగీర్ మొదటికొడుకు ఖుర్రకు, తర్వాతషాజహాన్, గద్దెయెక్కకుండా చేసి తనమొదటి భర్త షేర్‌ఖాన్ వల్ల తనకు కలిగిన కూతుర్ని జహంగీర్ నాల్గవ కొడుకు ష రియార్‌కిచ్చి పెళ్లిచేసి వారిని తనగుప్పెట్లో పెట్టుకుని మరికొన్నాళ్ళు తానే రాజ్యపాలన చేయాలని ప్రయత్నించించి నూర్జహాన్ అనే నవలవున్నది,

## 2

రేవతి దాశరధి మొదటి కూతురు, తర్వాత ఒకకొడుకూ నలుగుకూతుళ్ళు కలిగారు. దాశరధి యెలిమెంటరీ స్కూలు హెడ్‌మాస్టర్, సత్యం గుమాస్తాగా కూడా కుదురుకున్నాడు. తవపూరు లేమల్లెలో ఉన్న భూమిని స్వంతవ్యవసాయం చేస్తున్నాడు, పట్నవాసంలో యిన్ని విషయాలు చేతులోవుంటాయా అని ఆయన ఆలోచించాడు.

రేవతి యెలిమెంటరీ స్కూల్ చదువైపొగానే, దగ్గరలో ఉన్న తాలూకాలో మిడిల్‌స్కూలుకి జట్కగత్తెలతో వెళ్లింది. తర్వాత హైస్కూలు, సాయంకాలం తోటి పిల్లలతోకలిసి యింటికి వచ్చేది. పదిహేనోయెట బి.కామ్‌లో అడుగుపెట్టింది,

తల్లి ఆదిలక్ష్మి పెద్దరొద పెట్టి ది.

పిల్ల చెట్టులాగా ఎదిగిపోతున్నది, లావుగూడా రాక ముందు పెళ్లి చేసేయరూ వళ్లువచ్చిందంటే పోదు. తంతుందే

మోనని పెళ్లికొడుకు భయపడతాడు. చేస్తా చేస్తా అదెమ్మా అని విసుక్కున్నాడు దాశరథి ఆదాపులన యెవరూలేనప్పు డలా పిలుస్తాడు భార్యని సంబంధం చూశానన్నాడు, వివరా లడిగింది ఆదిలక్ష్మి విసుగ్గా చూస్తూనే వివరాలు చెప్పాడు.

అదేం సంబంధమండీ రంభవంటి కూతురుకీ? అన్నిదీర్ఘం తీస్తూ నోటిమీదో చెయ్యీ నడ్డిమీదో చెయ్యి పెట్టుకు నిలబడి అన్నది.

పోట్టి నలుపు చిన్న చిన్నకళ్ళు చదవూ చట్టూలేదు. డిగ్రీలేదే నలుగురూనవంరూ, భూములూలేవు అనితలతాటిం చింది

రంభవంటి నీకూతురు పదమూడేళ్లా వయస్సు వచ్చేప్పు టికె చాలాపొడుగైంది, చేతులూ నోరూ ధాటీగా తిప్పుతు న్నది దైవతు తమ రాజుకూతురు రేవతిలాగా పెరిగి పోయింది. నాకు బలరాము డుందలేదు దాన్ని అణిచిపెట్టెందుకు ఈబలరాము డనే పెళ్లికొడుకు బుద్ధిచుంతుడూ సమర్థుడూ కోర్టు వ్యవహా రాలు బాగా తెలుసు. యెవర్రి ఆస్తియెవరికి చెందుతుందో తెలుసుకుని, వారి ఆస్తి వారికి దఖలుపరుస్తాడు, అదేపెద్ద చదువు ఒకబందుగురాలు వదిన అవుతుంది సంతులేదని విచా రం వెలిబుచ్చితే, సగోత్రీకుడినీ బుద్ధిమంతుడినీ బాల్యం వదలనివాడినీ తెచ్చి దత్తుచేసుకోమని సలహాయిచ్చి దత్త మహూత్సవం. ఒడుగు సమర్ధతతో చేయించాడు. నువ్విలా పంకపెడతావనే యింకా సంబంధాలు చూశాను. పదిహేనేళ్ల కూతుర్ని చూచే మీరు ధడుచుకుని పెళ్లిచేసియూరలని చూస్తు

న్నారు, మేము చేసుకుంటే అజన్మాంతం భరించద్దా రేవతిని ముక్కుకి తాడేసి ఆడించేట్టున్నది అని కట్నం యెంతివ్వాలో నసిగారు, ఇంకా లాంఛనాలు వేడుకలు, మర్యాదలూ వుంటాయి అన్నారు. నేను తక్కిన కూతుళ్ళను గురించి ఆలోచించవద్దా? దీనికి చేసినవన్నీ వారికీ చేయాలిమరి, నాలుగువన్లు చక్కబెడుతూ ఆస్తి కాపాడుకుంటున్నా. ఈ అబ్బాయి ఒక్కడే.

“నాకేమీ యివ్వక్కర్లేదు, రేవతి పేరా పెట్టక్కర్లేదు, మీరేమివ్వదలచారో అది రేవతికే యివ్వండి మీఅమ్మాయి సంగతులు మీరే చూసుకోవాలి. నాసంగతి నేచూసుకుంటాను, నాకు బాధ్యతలున్నాయి. అని కుదవగలేసినట్లు చెప్పాడు. నీకీ సంబంధం యిష్టంలేకపోతే నువ్వే వెళికి వియ్యాలవారడిగే వన్నీ నువ్వే యిచ్చుకో. అని నేర్పుగా నోరుమూయించాడు దాశరధి.

పిల్ల లావు గూడా వస్తుందేమోనని భయపడుతున్న తల్లి ఒప్పేసుకున్నది. సరిగ్గా పదిహేడుయేళ్ళు నిండి పద్దెమిదోయెడురాగానే పెళ్ళి అయిందనిపించాడు తండ్రి.

3

మొగుడు ముద్దుగా చూస్తూ చదివిచ్చాడు రేవతి యింకామ్ చదువుతానన్నది రేవతి పట్నంలో తనమేనత్త వద్ద వుంచాడ. భర్త బలరామయ్య. మేనత్తపొలాలు బలరామయ్యే చూస్తాడు. తానువెళ్ళి చూచి వస్తువుండే వాడు.

మొదటి కానుపుకి తల్లివచ్చి వేడుక చేసి తీసికెళ్ళింది, యింకామ్ అయిపోయింది. అదేదో అకౌంటెన్సీ గూడా

మొగుడి వర్కిషన్ తోనే పూర్తిచేసింది రేవతి. రెండోకాన్పుకి హాస్పటల్లో చేర్చారు తల్లీ తండ్రీ ఖర్చులన్నీ వారివే.
మూడో కాన్పు యెడమైంది రేవతికి

పిల్లల్ని మా అమ్మ పెంచుతుంది, నాకు వుద్యోగం చేయాలని వున్నది మీరెప్పుడు యేదో వ్యవహారంలో మునిగి తేల్తూంటారు, తిండీ, నిద్రా వంటా అంతేనా? అని గునిసింది రేవతి ఆయేడు పంటలు బాగా పండినై ధాన్యం ధర పెరిగింది. లాభాలు కంటజూశాడు బలరామయ్య అవసరానికి పనికి వస్తుందని, నగలుకాని భార్యవంటి మీదుంచాడు. నాలుగెకరాలు పొలం చౌకగా వస్తే కొన్నాడు. ఇల్లు మొదలెట్టాడు. ఆధీమాతో భార్యరేవతికి బాంక్‌లో వుద్యోగం చూపించాడు.

మేనత్త మొగుడు పోయినాడు ఆమె కొడుకుకొడలు వద్ద వుండలేక పోయింది.

ఇప్పటి కాలపు ఆడపిల్లలు అత్తగారికి,వెరవరు రామయ్యా మొగుడినే ఆడిస్తారు. గెంతు అంటే గెంతాల్సిందే మొగుడు, మీ మామయ్య పేకాట సంబరంలో పడి నాకేమీ లేకుండా చేశారు. కొడుకూ కోడలికీ లోకువైనా, అని కొంగుతో కళ్లు తుడుచుకున్నది శేషమ్మ మేనత్త.

వచ్చి నాదగ్గరుండత్తయ్యా. అనిసూచించాడు.

నీపెళ్లామూ తక్కువేమీగాదు. చదువుకున్నది గూడానా వుద్యోగస్తురాలుగూడా ఆమె తెలివిగలదే చూశాగా పని అం

కోకండా తీయగా నవ్వుతూ యితరులచేత పనిచేయిస్తుంది, తనకు నచ్చిన వంటకాలు చేయించగలదు

బలరామయ్య నవ్వాడు అంతగా ఔడిసి కొడితే వేరే ఉందుగాని, అందరికంటె పెద్దత్తయ్యైపోయింది మావయ్య పోయాడు అత్తయ్యకు పసుపు కుంకం క్రింది యిచ్చిన యకరం భూమీ నీకు చెందెట్టు రాసింది ఆసంగచూస్తున్నా చేస్తా, మరినాకు ఫీజు యివ్వద్దూ, వండి తిండి పడేద్దువుగాని అని నవ్వించాడు.

మానాయనే, అని బలరామయ్య తల తన చేతులతో రాచి తన తలకు మెటికలు విరుచు కున్నది అత్తయ్య.

## 4

మామగారు దాశరధి అన్నమాటను బట్టుకున్నాడు. రేవతి తండ్రి మీద ప్రేమచేత సంగఖర్చులు తానూ పెట్టుకున్నది మరోరెండు కాన్పులకి తండ్రి తీసికెళ్లాడు అల్లుడు బలరామయ్యసాయంతో తక్కిన ఆడపిల్లలకి పెళ్లిళ్ళు చేశాడు కొడుకును జాబ్‌లో పెట్టాడు,

అలతా సవ్యంగా జరిగిపోతూ, ఆస్తిపెరుగుతూ తన వంటిమీది బంగారం బరువౌతూ, పిల్లలచదువులు సాఫీగా సాగిపోతున్నన్నాళ్లూ రేవతి బాగానే వున్నది, మొగుడికంటె నాలుగురెట్లు లావైంది ఆలావు మీద యింకా పొడుగ్గా కనబడుతున్నది మొదటి కొడుకుచదువు సియె అయిపోయింది కోడలొచ్చింది, కోడలు సుభద్ర యెమ్మే రేవతి యిపుడు బాంక్

యేజెంట్, ఆబాంక్‌లోనే సుభద్రక్లర్క్ అదిబాగానేవున్నది కాని కాలం ఒకేగాడినబడి గడవదు రెండోకోడుకు చదువు క్లిష్ట సమస్యలు తెచ్చిపెట్టింది, దుస్సహవాసాలు చేస్తున్నాడు. ఆడపిల్లల్ని వెంటెసుకు తిరుగుతున్నాడని వార్తలొచ్చాయి,

బలరామయ్య మేనత్త పేరేవుంటాననన్నది, చేయలేక పోతున్నాను, అన్నది

రామ్. నాకు కూతుర్ని పెంచుకోవాలని వున్నది నాకు భూమి వుండేట్టు చేశావు చేనడగను గూడా అడగలేదు, ఈభూమి నావద్దవుండేన న్నుకని బెట్టుకునుండే ఆడపిల్లకే చెందాలి. పెళ్లాం అడుగులకి మడుగు లో త్తేవాడికిచెందరాదు. నీకూతుర్ని పెంచుకోనా? అన్నది నాజూగ్గా.

వద్దత్తయ్యా! గోత్రం ఒకటికాదు నాకొడుకువద్దు నీకు. నా కూతురువద్దు వాళ్ళిద్దరు అప్పుడే రాజకీయాలలో తల దూర్చి. అదేదో సంఘంలో సభ్యులైనారు. మంచి అమ్మాయి వున్నది. దత్తుచేసుకుని పెళ్లి చేతువుగాని, మరో రెండేళ్లకి మేనత్త శేషమ్మ కోర్కె తీర్చాడు బలరామయ్య, మొగుడీ పన్నుల్లో పొలం పన్నులో మునిగివుంటే భార్య రేవతి తన రెండో కొడుకును తన దూరపుబంధువులు మేనమామలయే వారి వద్ద వుంచి చదివించింది, ఒక మేనమామ యస్పీ మర్కొక మేన మామ ఆర్మీలో వున్నాడు. రెండోకొడుకు ఆకతాయిగుణం కంట్రోల్‌చేశారు.

నీరెండోకొడుక్కి సంబంధాలొస్తున్నాయ రేవతీ! అని ఓ డజన్ సంబంధాలు యేకరువు పెట్టాడు బలరామయ్య,

కథా నిలయం
5236
శ్రీకాకుళం



రేవతి విన్నదిగానీ ఒకటీ నచ్చలేదు. నేచూస్తాలెండి సంబంధాలు, ఎవర్లో వున్నాగావాళ్లే వస్తారు, మొదటి కొడుక్కి చేశారుగా నిర్వాకం. ఆకోడలి కన్నీ మనమే చేయాల్సి వచ్చింది. జాబ్ డెలివరీస్, రోగం రొష్టు యేదొచ్చినా మనమే చేశాము ఒక్కనాడూ వాళ్లవాళ్ళు ఆదుకోలేదు ఇంకో **అత్త** అయితే, కోడల్ని యెదో మిషపెట్టి పంపేసేది **అన్న**మాట నిలబెట్టుకోలేదు, ఆదుకోలేదు అనిచెప్పేది. యేమెన్నో అయిందనిపించి తోలేశాడు తండ్రి, వంటి మీద బంగారమన్నా వుంచలేదు. వంటాదు వార్చారాదు. చామదుంపల కూర ఒకటి నేర్పింది కోడలు. గోంగూరపులుసు వండమన్నారదు. దానికే అవసోపాలు చూడలేక వంటామెను కుదిర్చారు మీరు, నాతమ్ముడు వాడి ఫ్రెండున్నా దివ్యమైన సంబంధాలు చూస్తున్నారు. అంటూ గర్వంగా చెప్పింది రేవతి.

నాఅధికారమంతా దీని హస్తగత మౌతున్నది నాకాళ్లు మోహం నెప్పులెక్కువై బిగిసిపోతున్నాయి, నడవలేను మునుపటిలాగా వ్యవహారాలు చేసి పెట్టి ఆర్జించటము లెదు సమర్ధతా వడిపోతున్నది. వరపతి తగ్గిపోయి దీనికి లోకువౌతున్నాను. అని ఒంటరిగా కూచుని వాపోయాడు భర్త బలరామయ్య.

తండ్రిగదూ చివరి సారిగా కొడుకు మరో సంబంధం వివరాలు చెప్పాడు భార్యకు ఒక్కకసురు కసిరింది,

చెప్పాగా నేచూస్తానని మనిషికోమాట గొడ్డుకో దెబ్బ చేశారుగా కూతురుకి ఒంటెడునగలూ పెట్టారు. వాళ్లు తమవూళ్లోనే పెళ్ళిజరగాలంటె, వాళ్ళ ఆచారప్రకారం యిష్టానుసారం

చేశారు విదేశం పంపారు వధూవరులను, డబ్బునొల్లుకురా. రోగంనయం జేసుకురా అని పెళ్లాన్ని దిగచ్చి పోతూ వుంటా డల్లుడు దాని విరహమోర్వ తానూవస్తాడు. రాచమర్యాధలూ. క్లబుతో మెంబరు. కాగ టెయిల్‌పార్టీ వాడికి అండదండ లేదా వాళ్లేం చేస్తారు,మానాన్న అన్నమాట నిలబెట్టుకుని అయనే నాకన్నీ చేశాడు. అని దెప్పి తలతాటించి, చేతులు తిప్పి కారులో వెళ్ళిపోయింది.

## 5

ఆనాడు ఆదివారం వాలు కుర్చీలో వాలి ఇంగ్లీష్‌వీక్లీ తిర గేసేప్పటి, రెండొకొడుకు చంద్రశేఖర్ పెళ్ళిఫోటో కంటబడింది వారికిపెళ్లైంది అని ఇంగ్లీషు టైటిల్ ఇంకావధూవరుల చిత్రా లున్నాయి. దిమ్మరపోయింది రేవత్ర ఇప్పుడు ఆడపిల్లల్నినే వీక్లీకి తీసుకుంటున్నారని ఇంగ్లీషు వీక్లీలో చదివింది, యేడేళ్లు జాబ్‌చేస్తారుట తరువాతే చేయాలీ యెవడినన్నా హాక్‌చేసి పెళ్ళాడుతారు గాబోలుయానే వోఅమ్మాయిని. చూస్తూవుండి పోయింది,

బలరామయ్య కష్టసాయంతో ప్రయత్నించినదుస్తు వచ్చాడు, నోటమాటలేక కూర్చునివున్న భార్యనుచూశాడు, కొద్దిరోజుల్లోనే ఉద్యోగవిరమణ చేయబోతున్నది. హూదా చేయిజారిపోతుందని విచారంగా వున్నదనుకున్నాడు ఆయన్ని చూడగానే రేవతి వీక్లీ కిందబడేసింది, వంగి పత్రిక అందు కోలేక అలాగేచూశాడాయన కళ్లద్దాలలోంచి మసగ్గా కొడుకూ కోడలు పెళ్లిఫోటో కనిపించింది. నవ్వాడు,

చూశావా రేవతీ! మనిద్దరి కంటె బలవంతుడు పై వాడున్నాడు. అదన్నాగుర్తించు. నీచేతులో యేమీ లేదు. నాచేతులో యేమీలేదు అంతామాయ భగవంతుని చేతి కీలుబొమ్మలం యేదో చేస్తున్నామనీ చేయగలమనీ అహంకరిస్తూ కాలం గడుపుతాము అని పైకి చూసి దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు.

రిటైరైనా, ఇంట్లో అధికారం వదలక, సడలించక రేవతి తనగుప్పెట్లోనే వుంచుకున్నది.

ఔరంగజేబ్ చక్రవర్తి దక్కన్‌వరకు మొగలాయీ సామ్రాజ్యవిస్తీరణం చేయుగలిగాడు అతిక్రూరుడూ యీ సాదుషా అని అనిపించుకున్నాడు. కానిపాపం తొలభైయేళ్లు బతికి యేమి చూశాడంటే తన పరువాతితరం నాల్గువైపులా రివోల్ట చేయుటం చూశాడు.

అలాగే రేవతీ, మూడో తరం రివోల్టచేయుటం లొంగక పోవటం, వెరవకపోవటం. భయము భక్తిలేక విచ్చలవిడిగా విహరించటం చూసింది. తమ యిష్టమొచ్చిన చదువులే చదివారు. ఇష్టమొచ్చిన ఉద్యోగాలే చేస్తున్నారు ఇష్టం లేకపోతే వ్యాపారం పెడతామని డబ్బుయిచ్చేదాకా ఊరుకోడు ఇప్పటికే భూములమ్మల్సివచ్చింది బాంక్ నుండి డ్రా చేయాల్సివచ్చింది. అప్పులిప్పిచావలసి వచ్చింది. రేవతీ దర్పము అలాగే ఉన్నది మనమరాలికి గొప్ప సంబంధ మొచ్చిందని చెప్తే అయిదులక్షలు వదిలినై. పెళ్ళికొడుకు, పిల్లలవ్యాధుల నిపుణుడు యు.యస్‌యేలో జాబ్,

వార్తలు వింటుంటే రెండోకొడుకు చంద్రశేఖర్, వాడిభార్య సులోచనా మంచిజాబ్స్‌లో ఉండటమేగా సైడుబిజినెస్‌లాగా రెడీమేడ్‌దుస్తుల షాపుగూడ రన్‌చేస్తూ పిల్లన్నీ కన్నారు. పిల్లలూ తెలివిగలవాళ్లే, ఒకడు పిన్నవయసులోనే ఎయిర్ ఫోర్స్‌లో ట్రెయినింగ్‌కి సెలెక్టయితే మరొకడు మిలటరీ స్కూల్లో అడ్మిషన్ తెచ్చుకున్నాడు చివరివాడు నేవీలో అడుగుంచాడుట. ఇల్లుకొనుకున్నారుట. ఫార్మర్‌గా వచ్చి చూసి మర్యాదగా ఉండిపెళ్లిపోయారు. సులోచనింకా తెలివిగలది. వచ్చినప్పుడు పట్టు చీరలు పట్టుబట్టలూ తెచ్చి ప్రెజెంట్ చేసింది. సత్యనారాయణవ్రతం చెస్తానని అనీ అరేంజ్ చేయించి పూజచేసింది ముచ్చటగా శాకాహారే. ఆంధ్రాకాదెక్కిగాని ఆచారాలు హిందూ ఆచారాలే కత్తిరింపు జుట్టుగాదు అత్తమామ యెదురుగ్గా కుర్చీలోకూచోదు వంటినిండా పమిటి కప్పుకుంటుంది మోచేతులకిందికి జాకెట్టు మెళ్లో నల్లపూసలహారం దానికి పతకం,

అరెరే! సివిల్‌మేరేజెందుకు ఇంటికి తీసుకురా మన ఆచారప్రకారం వైభవంగా పెళ్లిచేస్తాము అని ఆహ్వానించక పోతినే గొంతెమ్మకోరికకోరుతూ గొప్పసంబంధం కోసం చూస్తూవుండిపోతినే అని విచారించింది రేవతి,

పరిపరి విధాలపోయింది మనస్సు ఓటమి అంగీకరించదు మనస్సు అధికారం వదలటానికి అంగీకరించదు మనస్సు భూములూ ఇల్లు అమ్మి మీభాగం మీరు తీసుకుందురుగాని రమ్మని నేర్పుగారపిప్పించి, కోడలికి అధికారమప్పగిస్తున్నట్టు భ్రమకల్పించి, ఇక్కడే ఉంచేసేట్టు చూడాలి ఇక్కడా

అంతస్తులయిళ్లు కట్టించి, వ్యాపారం నడుపుదామని నమ్మించి ఆపాలి,

భర్త బలరామయ్యతో సఖ్యంగా ఉండి తన ఆలోచన చెప్పింది రేవతి బలరామయ్య యింకాబలం తగ్గి మంచంలోనే వుంటున్నాడు. అతిప్రయత్నం మీదలేచి స్వంత పనులు మెల్లిగా చేసుకుని, ఆలివిగాని చేతితో స్పూన్ పట్టుకుని భోజనమైందనిపించి, వెళ్ళిమంచం మీద వాలుతాడు మళ్లీ.

భార్య చెప్పేదంతా విని తల అడ్డంగా తిప్పాడు. పైకి చూశాడు.

యేమోనాకు నమ్మకంలేదు అన్నాడు కాసేపు మౌనంగా వున్నాడు. చివరికి అన్నాడు.

నీకింకా అధికారం చెలాయించాలనే కోరికచావలేదు రేవతీ నూర్జహాన్ గూడాయిలాగే। జహాంగీర్ చక్రవర్తి అశక్తుడై వృద్ధు అయి తన మీద ఆధారపడివున్నాడని తలచి షేర్‌ఖాన్ వల్లతనకు గలిగినకూతుర్ని జహింగీర్ నాల్గవకొడుక్కు యిచ్చి పెళ్ళిచేసి, వారిద్దరినీ నామక గద్దెమీదుంచి మరికొన్నాళ్ళు రాజ్యపాలన చేయాలని ఆశించింది. కాని రాజపుత్రులు అలా జరగనీయలేదు, జహాంగీర్ మొదటి కొడుకు ఖుర్రమ్‌కే సాయ పడి గద్దెనెక్కేట్టు చేయగలిగాడు. ఆయనే తర్వాత షాజహాన్ నీవూఅలాగే వాళ్ళపిల్లలకి పెళ్లిసంబంధాలు చూసి పెళ్ళిచేస్తా ననీ, ఆస్తిలో భాగమొస్తుందన్నీ, బిజినెస్‌రన్ చేసిలక్షలార్జిం చు దామని రప్పిక చి నా అధికారం నీదేనని తెలిసిపోతుంది. వదలననీ తెలిసిపోతుంది. ఆస్తి లేదని తెలిసిపోతుంది షరాబుగిరీ

నీపెద్దకొడుకే నిర్వహిస్తాడనీ తెలిసిపోతుంది. మరికొన్నాళ్ళ గద్దెమీదే వుండదలచిపిలిపించావనీ తెలిసిపోతుంది సులోచన ముంబాయి అమ్మాయి మరాఠా. ఉద్యోగాలు చేసింది సైడు బిజినెస్సు నడుపుతుంటున్నదీ. అంటే ప్రపంచం తీరు తెన్నులు తెలుసు నన్నమాట నీశిధిలసామ్రాజ్యానికి వస్తుందా నాళ్ళంతాఫార్మల్‌గా వుంటారు నువ్వుగమనించలేదేమో. బాంధవ్యం తిరగెసి పిలవలేదు, ఆశ ఆనేది మనుషుల్ని లొంగదీసి ఆడిస్తుంది. నీఆశ అధికారం మీదే నిలబడేంది అందరూ నువ్వ చెప్పినట్టు వినాలని ఆశిస్తావు మహామహా నాయకులే, దేశ భక్తులే అలా ఆశించి, చివరికినిజం గుర్తించగలిగారు అని ముగించి కళ్ళుమూసుకు పడుకున్నాడు బలరామయ్య-

(•)-(•)